

కలుపు మొక్కల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సహకారంతో పార్థీనియం కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సదస్సుకి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ ఈ కలుపు మొక్క నివారణకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని, తమ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వక్షశాస్త్ర విభాగ ఇన్చార్జి డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి తమ కళాశాలలో అనేక పర్యావరణ అనుకూల కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు కూడా పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు కళాశాల మైదానంలో ఉన్న పార్టీనియం మొక్కలను తొలగించారు. కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో పాటు కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, డాక్టర్ పి. రాజగోపాల్, ఎం. బాలు నాయక్, కే కరుణ రత్నకుమార్ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు కేంద్రం దాసోహం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు విమర్శ

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు

ప్రజాశక్తి-నెల్లూరు

పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లుగా మార్పు చేసి అమలు చేసేందుకు కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు చేస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు విమర్శించారు. కేంద్రం నిరంతరం కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచీ పరిచేందుకు పరితపిస్తూ కార్మికరంగాన్ని నిర్వీర్యం చేస్తుందని దుయ్యబట్టారు. మంగళవారం స్థానిక పప్పుల వీధిలోని జెసి భవన్‌లో నారు కృష్ణయ్య నగర్, పిడుగు మురళీ ప్రాంగణంలో సిఐటియు నగర 11వ మహాసభ జరిగింది. తొలుత సిఐటియు జెండాను నగర సీనియర్ నాయకులు పి.సూర్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన నారు కృష్ణయ్య చిత్రపటానికి సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, పిడుగు మురళి చిత్ర పటానికి సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహాసభ ప్రారంభోత్సవానికి ముందుగా ఇటీవల కాలంలో కార్మికోద్యమంలో మృతి చెందిన పలువురు నాయకులకు సిఐటియు నాయకులు పి.సుధాకర్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయ న్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాలు అవలంభించడం వల్ల విశాఖ ఉక్కు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తారన్నారు. నగర కార్మికోద్యమం అనేక పోరాటాల్లో అగ్రభాగాన ఉంటుందని, పోరాడి అనేక విజయాలు సాధించామ న్నారు. రాబోయే రోజుల్లో సంఘాలలో లేని కార్మికులందరినీ సంఘటితం చేసి పోరాటాలు మరింత ఉధతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా అత్తిమూరు శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసులు, అంగన్‌వాడీ వర్కర్స్ యూని యన్‌కు చెందిన కామాక్షమ్మ లు వ్యవహరించారు. కార్యదర్శి నివేదికను సిఐటియు నాయకులు జి.నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సుమారు 15 తీర్మానాలు ప్రవేశపెట్టిగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, కార్యదర్శి కె. అజయ్ కుమార్, రూరల్ కార్యదర్శి కె. పెంచలనరసయ్య, సిఐటియు నగర నాయకులు అత్తిమూరు శ్రీనివా సులు, కాయంబు శ్రీనివాసులు, ఏ. కామాక్షమ్మ, జి. కామాక్షమ్మ ఎం. అశోక్, మూలం ప్రసాద్, సిహెచ్. దామోదర్ రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

46 మందితో నూతన కమిటీ ఎన్నిక

46 మందితో సిఐటియు నగర నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర సిఐటియు అధ్యక్షులుగా అత్తిమూరు శ్రీనివాసులు, కార్యదర్శిగా జి.నాగేశ్వరరావు, కోశాధికారిగా బి.రాంబాబులను ఎన్నుకున్నారు. 13 మందితో నూతన ఆఫీస్ బేరర్స్‌ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహాసభ ప్రతినిధి వర్గం ప్రకటించింది.

నూతన కమిటీ నాయకులు

కార్మికుల శ్రమ దోపిడీ : సిఐటియు

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్

నెల్లూరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయని, అందులో భాగంగానే 4 లేబర్ కోడ్లను రూపొందించి అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ విమర్శించారు. మంగళవారం నగరంలోని పప్పుల వీధి ప్రాంతంలోని జెసి భవన్‌లో సిఐటియు నగర 11వ మహాసభ నిర్వహించారు. అనంతరం సాయంత్రం పప్పుల వీధి సెంటర్ నుండి శెట్టిగుంట రోడ్ సెంటర్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహి ంచారు.అక్కడ బహిరంగ సభ నిర్వహిం చారు. ఈ సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ నగర ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు కార్మికు లనుద్దేశించి ప్రసంగించారు. సిఐటియు నగర మహాసభలలో గడచిన మూడు సంవత్సరాల కాలంలో నాయకత్వాన్ని కార్మికులు నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలను సమీక్షించుకున్నామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ భవిష్యత్తులో చేసే పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకుందున్నారు. సిఐటియు నిర్వహించే ఉద్యమాలు పోరాటాలలో కార్మికులు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు సిఐటియు నగర్ ఆఫీస్ బేరర్స్ ఆర్ శ్రీనివాసులు ,మూలం ప్రసాద్, ఎం అశోక్, పి. సుధాకర్,సిహెచ్ దామోదర్ రెడ్డి, ఎస్.బాబురావు, ఏ. కామాక్షమ్మ,జి. కామాక్షమ్మ పాల్గొన్నారు.

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

తీర ప్రాంతం అభివృద్ధికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి -ఉలవపాడు :మండలంలోని కరేడు పంచాయతీలో నాబార్డ్ నిధులు రూ. 2.45 కోట్లతోకరేడు ర్యాంపునుంచి రామా యపట్నం వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులకు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వైసిపి హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రజల ప్రయాణ సౌకర్యార్థం రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, రాంబాబు, మెట్ట శ్రీనివాస్ రెడ్డి, జెట్టి సుబ్బరామిరెడ్డి, బాల మురళి, వాయల శీను, వెంకట్రామిరెడ్డి, గొల్లపోతు యానాది, బెల్లం కష్ణమోహన్, సుదర్శి శ్రీను, బ్రహ్మారెడ్డి, అమరనేని హరిబాబు, అమ్మనబ్రోలు రమేష్, మహిళా అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, బిజెపి నాయకులు చట్టా.తిరుమల ఉన్నారు.

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

'చలో కరేడు' విజయవంతం : సిపిఎం

రైతులు, మహిళలు, ప్రజలకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కరేడులో బలవంతపు భూసేకరణ వ్యతిరేక పోరాటం 50వ రోజుకు చేరిన సందర్భంలో ఎపి రైతు సంఘం, సంఘాల సమన్వయ కమిటీ ఇచ్చిన చలో కరేడు విజయవంతంగా జరిగిందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. సిపిఎం కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శులు, ఎస్‌ఎ గౌస్, జీవీబీ కుమార్, జి వెంకటేశ్వర్లు మంగళవారం కందుకూరులో మాట్లాడారు. ప్రభుత్వ నిర్బంధాన్నిలెక్కచేయకుండా 500 మందితో సభ జరిపి వందలాది మందితో జాతీయ రహదారిని దిగ్బంధనం చేసి సత్తా చాటిన కరేడు గ్రామ ప్రజలకు, మహిళలకు, రైతులకు సిపిఎం తరపున అభినందనలు తెలిపారు. నిర్బంధంలోనూ కరేడు చేరుకున్న రాష్ట్ర నాయకత్వం ప్రజలలో ఒక ధైర్యాన్ని నింపి 500 మందితో సభ జరపటం అందరిని ఆశ్చర్యానికి గురిచేసిందని అభిప్రాయపడ్డారు.ఒకపక్క ప్రభుత్వ నిర్బంధం, రెండో పక్క వర్షాన్నిలెక్క చేయకుండా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఇతర వామపక్షాల నాయకుల నేతృత్వంలో జాతీయ రహదారిని దిగ్బంధించారని కొనియాడారు. పోరాడితే పోయేదేమీ లేదు కరేడు ప్రజల కష్టాలు తప్ప అని అని రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన భరోసాతో గ్రామ కెవిసి నాయకులు బత్తల రమణారెడ్డి, మిరియం శ్రీనివాసులు, జాలిరెడ్డి రంగంలోకి దిగి ప్రజలను సమీకరించి సభను విజయవంతం చేసినందుకు వారికి కతజ్ఞతలు తెలిపారు. అరెస్టులను ఖండిస్తూ నెల్లూరు ,ప్రకాశం జిల్లాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి సంఘీభావం తెలపడం ఉద్యమ తీవ్రతను తెలియజేస్తుందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు ప్రజాభిప్రాయాన్ని గౌరవించి మళ్లీ గ్రామసభలు పెట్టకుండా భూసేకరణ ప్రకటనను వెనక్కు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సూర్య ప్రకాశ్‌రావుకు అవార్డు

ప్రజాశక్తి - లింగసముద్రం :రాష్ట్ర సజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ సహకారంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐ.ఐ.పి.సి), ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పాయ్) వారు ప్రపంచ గిరిజన దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరానికి గానూ ట్రైబల్ ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డును మండలంలోని మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సూర్య ప్రకాశ్‌రావు అందుకున్నారు. విజయ వాడలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం, ప్రపంచ గిరిజన దినోత్సవం వేడుక కార్యక్రమంలో ఈ అవార్డు ను కార్యక్రమ ముఖ్య అతిథి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ,పాయ్ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ కొంపల్లి సుందర్,ఫోటోగ్రఫీ అకాడమీ అఫ్ ఇండియా వ్యవస్థాపక ఛైర్మన్ తమ్మా శ్రీని వాసరెడ్డి, అవనిగడ్డ ఎంఎల్‌ఎ మండలి బుద్ధ ప్రసాద్, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, సిఇఒ ఆర్.మల్లిఖార్జునరావు అందజేశారు. ఫోటోగ్రఫీ అకాడమీ అఫ్ ఇండియా అధ్యక్షుడు గొల్ల నారాయణరావు, వెంకటరమణ, ఉపాధ్యక్షులు డాక్టర్ కొంపల్లి సుందర్, వివిధ రాష్టాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

అవార్డును అందుకుంటున్న హెచ్‌ఎం సూర్య ప్రకాశ్‌రావు

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు కె పెంచల నరసయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రూరల్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వేదాయపాళెం సమీపంలోని మన్సూర్ భవన్‌లో రూరల్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మూడవ మహాసభ నిర్వహించారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, కార్యదర్శి కె పెంచల నరసయ్య మాట్లాడుతూ గత 42 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరారు. సమ్మె సమయంలో జూలైలో వేతనాలు పెంచుతామని, గ్రాట్యుటీకి సిఫారసు చేస్తామని, మతి చెందిన కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, అంత్యక్రియ ఖర్చులు రూ.20,000 ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్ వయసును 40 నుండి 50 సంవత్సరాలకు పెంచాలని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.

31 మందితో నూతన కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం 31 మందితో కొత్త కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలిగా టీ. నాగభూషణమ్మ, కార్యదర్శిగా తాటిపర్తి సంపూర్ణమ్మ, కోశాధికారిగా ఎస్. రత్నమ్మ ఎన్నికయ్యారు. ఆఫీస్ బేరర్స్‌గా ఆర్. వెంకట కుమారి, జి. సారమ్మ, హెచ్. రాణి ఎన్నికయ్యారు. శ్రామిక మహిళ రూరల్ కన్వీనర్ ఎస్.కే. షాహినా బేగం, సిఐటియు నాయకులు ఎస్.కే. ఖాజావలి, ఎం. సుధాకర్, ఎస్.కే. షబ్బీర్, కష్ణమూర్తి, రమ, ఆర్. నాగభూషణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ నాయకులు

సిపిఐ జిల్లా కార్యదర్శిగా అరెగెల సాయి

42 మందితో నూతన కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :సిపిఐ జిల్లా 26 మహాసభలు మంగళవారంతో ముగిశాయి. నూతర జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా అరిగెల సాయి, సహాయ కార్యదర్శులుగా నందిపోగు రమణయ్య, యామాల మధులతోపాటు 42 మందితో నూత కమిటీని ఎన్నుకున్నారు. ఇద్దరిని ప్రత్యేక ఆహ్వాని తులుగాను జిల్లా కార్యవర్గ సభ్యులుగా అరిగెల నాగేంద్ర సాయి, దామా అంకయ్య, పి మాలకొండయ్య, సయ్యద్ సిరాజ్, మధు, నంది పోగు రమణయ్య, కె వినోదమ్మ,చిన్న అంకయ్య, షాన్‌వాజ్, బి సురేష్, పి.శంకర్ కిషోర్, నాగరాజులను ఎన్నుకున్నారు. కార్యవర్గానికి ఆహ్వానితులుగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మున్నాలను ఎన్నుకున్నారు. ఈనెల 23న ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, . రాష్ట్ర మహాసభలలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పోరాటం సమాయత్తం కావాలని హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

అరెగెలసాయి

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని పలు ప్రాంతాలల్లో వినియోగదారుల అనుమతి లేకుండా, వారికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా బాగా పనిచేస్తున్న మీటర్లను తొలగించి స్మార్ట్ మీటర్లు బిగించడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం 20,21 డివిజన్ ప్రాంతానికి సంబంధించిన విద్యుత్తు సబ్ స్టేషన్ ఎదుట సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల అమరిక కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా సిపిఎం శ్రేణులు, ప్రజలు కొండాయపాళెం గేటు ప్రాంతం నుంచి ప్రదర్శనగా విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు చేరుకున్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యతోపాటు మరి కొన్ని సమస్యలను విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏఈకి వివరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, ఎన్నికల ప్రచారంతో చేసిన హామీలను విస్మరించడమే కాకుండా గత ప్రభుత్వం పయనించిన మార్గంలో ఈ ప్రభుత్వం పయనించడం దారుణమన్నారు. ముఖ్యంగా తాము అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్తు ఛార్జీలు పెంచడం లేదని చెబుతూ, ట్రూ అప్ పేరుతో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు.ప్రభుత్వం తక్షణమే ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల విధానాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల అమరికను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు.శ్రీనివాసులు 20వ డివిజన్ కార్యదర్శి రమణయ్య21డివిజన్ కార్యదర్శిలు ఏ. శ్రీనివాసులు సిహెచ్.రత్నం పార్టీ సభ్యులు డీమార్ట్ ఆటో స్టాండ్ కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి- ఉలవపాడు

మండలంలోని కరేడు, అలగాయపాలెం గ్రామ సచివాలయాలయాల్లో మంగళ వారం ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు తనిఖీ చేశారు. పౌరసేవల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. అటెండెన్స్, మూవ్‌మెంట్ రిజిస్టర్ లను పరిశీలించారు. విధులకు ఎంతమంది హాజరయ్యారు, అనుమతి లేకుండా బయటకు వెళ్లిన సిబ్బంది ఎవరు అనే వివరాలను ఆరా తీశారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఇంటూరి

నేడు 'కాకాణి' విడుదల

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి : మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి నేడు జైలు నుంచి విడుదల కానున్నారు. హైకోర్టులో సోమవారం ఆయనకు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం విడుదల చేస్తారని భావించారు. హైకోర్టు నుంచి ఉత్తర్వులు రావడం ఆస్యలం కావడం, గూడూరు కోర్టులో పత్రాలు సమర్పించి, జామీను పత్రాలు సమర్పించారు. ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో కోర్టు సాయంత్రం 5.30 గంటలకు పత్రాలు తీసుకొచ్చారు. సమయం మించిపోవడంతో జైలు అధికారులు విడుదల చేయడానికి సమ్మతించలేదు. నేడు ఉదయం 10.30 గంటలకు విడుదల కానున్నారు. జిల్లాలో ఉండానికి అవకాశం లేకపోవడంతో విడుదలైన వెంటనే ఆయన గూడూరు లేదా తాడేపల్లి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

తైక్వాండో పోటీలలో సత్తాచాటిన 'బిఆర్ ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణం పామూరు రోడ్డు లోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో జరిగిన 10వ ఓపెన్ ట్రైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు. జె.రష్మీ, జె.కీర్తన, సుఫియాన్ లు గోల్డ్ మెడల్ సాధించగా అఫ్రాన్ సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను కందుకూరు ఎంయల్‌ఎ ఇంటూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేహదారుఢ్యం పెంచే ఇతర విషయాలపై కూడా శ్రద్ధ వహించాలని కోరారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ట్రైక్వాండో మాస్టర్ సలాం, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

CHANGE OF NAME

I, MOHAMMAD MUHEEB BASHA (Old name), Resident of D.No.20-4-589, Ayesha Manzil, Mansoor Nagar, Kotamitta, Nellore -524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **MOHAMMED MUHEEB BASHA** (New name) S/o. MOHAMMED MUHEETH BASHA.

CHANGE OF NAME

I, MOHAMMAD MUHID BASHA (Old name), Resident of D.No.22-7-16, Kummari Street, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **MOHAMMED MUHEETH BASHA** (New name) S/o. MOHAMMED GOUSE MOHIDDIN (Late)

CHANGE OF NAME

I, KASTURI PUTTUBOYINA, (Old name), W/o. PUTTUBOYINA HARIKRISHNA, West Street, Mahimaluru (Vi & Po), Atmakur (M), SPSR Nellore Dt, AP-524307. changed my name to **PUTTUBOINA KATHURI** Henceforth i will be known as **PUTTUBOINA KASTHURI.**

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 715 of 2024

Between:
Mr. Thoka Nithish Kumar Yadav @T. Nithish Kumar @ Nithish Kumar. T ...**Petitioner**

AND

Mr. Shankar M.K & Others ...**Respondents**

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
3. M/s. Vemuri Kaveri Travels Rep. by Vemuri Vinod Kumar, S/o Not known to the Petitioner, Aged about: Major, Occ: Business, Off Address: Shop No.18, Gupthas Square 60 Feet Road, Ongole, Ongole, Prakasham Dist, A.P. 523001. R/o, H.No. 4-375, Venkateshwaranagar, Ongole, Ongole-1, Prakasham District, A.P. 523001.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1 & 3) for compensation of Rs.45,00,000/- and the same is posted for your appearance on 01-09-2025.

You are advised to appear on 01-09-2025 at about 10.30 a.m. before the said Court

At: Secunderabad
Date:02-08-2025

K.S. JAYA BABU RAO
G. KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 596 of 2024

Between:
Mr. Dr. Akshay Subhash Kulkarni@ Kulakarni Akshay ...**Petitioner**

AND

Mr. Shankar M.K & Others ...**Respondents**

To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
3. M/s. Vemuri Kaveri Travels Rep. by Vemuri Vinod Kumar, S/o Not known to the Petitioner, Aged about: Major, Occ: Business, Off Address: Shop No.18, Gupthas Square 60 Feet Road, Ongole, Ongole, Prakasham Dist, A.P. 523001. R/o, H.No. 4-375, Venkateshwaranagar, Ongole, Ongole-1, Prakasham District, A.P. 523001.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1 & 3) for compensation of Rs.2,00,000/- and the same is posted for your appearance on 01-09-2025.

You are advised to appear on 01-09-2025 at about 10.30 a.m. before the said Court

At: Secunderabad
Date:02-08-2025

K.S. JAYA BABU RAO
G. KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.
Cell: 9490132456

అంగన్‌వాడీలకు రూ.26వేలు వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు సుజాతమ్మ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్‌లో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆత్మకూరు ప్రాజెక్టు మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ వివిధ రకాల యాప్‌లను రద్దు చేయాలన్నారు. అందరికీ ట్యాబ్‌లను ఇవ్వాలన్నారు. పిల్లలకు ఇచ్చే కూరగాయలు, సరుకులు బిల్లులను పెంచాలని, గ్యాస్ బిల్లులు పెంచాలన్నారు. గతంలో 42 రోజులు సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, ఈ సమావేశానికి ఆత్మకూరు, ఎఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల సెక్టార్ల నుండి 75మంది అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. అనంతరం 17 మందితో కార్యదర్శి వర్గ సభ్యులను 20 మంది కమిటీ సభ్యులతో ప్రాజెక్ట్ కమిటీ ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు జి వి శివప్రసాద్, ప్రాజెక్టు కార్యదర్శి పి.రాధమ్మ, అధ్యక్షురాలు కె.రమణమ్మ, కోశాధికారి సిహెచ్.రూతమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయభారతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.జమీల, ప్రచార కార్యదర్శి నాగరత్నలను ఎన్నుకున్నారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలంలోని నెల్లూరు గ్రామ సచివాలయంలో ఆత్మ, జిల్లా వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో ఖరీఫ్ 2025 సీజన్‌కు సంబంధించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం నెల్లూరు శాస్త్రవేత్త డాక్టర్ మధుసూదన్, ప్రస్తుతం వరిలో ఆశిస్తున్న పురుగు, తెగుళ్లు, వాటి నివారణ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త వినీత మాట్లాడుతూ సమగ్ర ఎరువుల యాజమాన్యంపై సలహాలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు అన్నదాత సుఖీభవ – పిఎంకిసాన్ పథకం ఇంకా ఏవైనా కారణాలతో లబ్ధి పొందని రైతులకు తప్పనిసరిగా 20వ తేదీలోగా సమీప రైతు సేవా కేంద్రంలో గ్రీవెన్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ శివ జ్యోతి, ఎఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ సురేఖ, డిఆర్‌సి, ఎడిఎ శ్రీ మారుతీ దేవి, ఎపిసిఎన్ఎఫ్ ఎంటి వెంకటలక్ష్మి, సిబ్బంది, మహిళా గ్రామ సర్పంచ్, విఎఎ శ్రీహరి గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ఉదయగిరి : షబ్బీర్ కాలనీ ఉర్దూ పాఠశాలను మంగళవారం జిల్లా ఉర్దూ విద్యాశాఖ అధికారి ఖాజా మొహిద్దీన్ ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులు అసెస్మెంట్ బుక్స్ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు. అనంతరం మధ్యాహ్న భోజనంను రుచిచూసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలలో విద్యార్థులు సామర్థ్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని సంతృప్తిని వ్యక్తం చేసి ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు మున్నా పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో కమిషనర్ సందర్శన

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని తలసేమియా బాధిత చిన్నారులను గుర్తించి వారికి చికిత్స అందించాలని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన రెడ్‌క్రాస్ భవనాన్ని సందర్శించి అక్కడ సేవా కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్ తలసేమియా వ్యాధి గురించి, బాధిత చిన్నారులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. రక్తకేంద్రం ఇన్‌చార్జ్ డాక్టర్ టి.రమ్య రక్తకేంద్రంలో ఉన్న యంత్రసామాగ్రి, పరికరాలు, దాతల నుండి సేకరించిన రక్తానికి చేసే పరీక్షలను, రక్తాన్ని రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్ లెట్స్‌గా విభజించి అవసరమైన వారికి అందించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పలు మెట్రో నగరాలకు దీటుగా కావలిలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం, తలసేమియా అనుసంధాన సదుపాయాలు నిర్వహిస్తుండటం ప్రశంసనీయమన్నారు. కావలి పట్టణంలోని ప్రతీ వార్డులో రక్తలేమితో ఉన్న చిన్నారుల గురించి, వారికి తలసేమియా పరీక్షలు చేయించాలన్నారు. తమ పరిధిలోని ఎఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించి, గుర్తింపు ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. అనంతరం ఆయన తలసేమియా కేంద్రంలో రక్తం ఎక్కించుకుంటున్న చిన్నారులను, వారి తల్లిదండ్రులతో ముచ్చటించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు వారి చేతుల మీదుగా చిన్నారులకు పౌష్టికాహార పదార్థాలు, మందులు అందజేశారు. కమిషనర్ శ్రావణ్ కుమార్ ను, వారితో పాటు రెడ్‌క్రాస్‌ను సందర్శించిన గౌరవ సభ్యులు కొండపనాయుడు, లెక్కల ఉమామహేశ్వర్ రెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాశ్, వైస్ చైర్మన్ కె.హరినాథ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగి బోలేటి రజని, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి : ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టియుసిసి) సెంట్రల్ కమిటీ మెంబర్ తాలేటి రామచంద్రయ్య నాయకత్వంలో మంగళవారం కావలి మున్సిపల్ కమిషనర్‌కు (టియుసిసి) అనుబంధ నేతాజీ మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ ఇవ్వాలన్నారు. డ్రైవర్ కింద ఐదు సంవత్సరాలు పూర్తయిన వారికి ఆప్కాస్ ఆర్డర్ నెంబరు చేయాలని కోరారు. ఆప్కాస్‌లో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికులను వేధిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం కావలి మున్సిపాలిటీలో నూతనంగా నేతాజీ మున్సిపల్ కార్మిక యూనియన్ ఎన్నికైన కమిటీ మున్సిపల్ ఆఫీసులో కమిషనర్ శ్రావణ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కావలి ఏసు, ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి, భాను ప్రసాద్, చెట్టుపల్లి హైమావతమ్మ, శెట్టిపల్లి కొండయ్య, చెట్టుపల్లి రవి, శెట్టిపల్లి ఎలుమలయ్య, పి.శివ కోటయ్య, కిషోర్, మాతమ్మ, ఉమాదేవి, కోటేశ్వరమ్మ, శివ కోటేశ్వరమ్మ, భాగ్యమ్మ మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని వరికుంటపాడు, భోయమడుగు, రామాపురం, సాతువారిపల్లి, తూర్పు రొంపిదొడ్ల పంచాయతీల పరిధిలో మంగళవారం ప్రత్యేక వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించారు. వరికుంటపాడు జెడ్‌పి హైస్కూల్లో జరిగిన కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పద్మజ పరిశీలించారు. హైస్కూల్ పరిధిలో 5-7 సంవత్సరాల పిల్లలకు డిపిటి, 10-16 సంవత్సరాల పిల్లలకు టిడి వ్యాక్సిన్ ఇచ్చారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే దగ్గు, జలుబు, కోరింత దగ్గు, కంఠ సర్పి వంటి వ్యాధులను నివారించేందుకు ఈ వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రాజశేఖర్, డాక్టర్ ఆయేషా, సువార్తమ్మ, వెంకటయ్య, జానకి పాల్గొన్నారు.

22న 'చలో కలెక్టరేట్'

జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుల పిలుపు

ఆత్మకూరు వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికి జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో (చెర్లో రమణారెడ్డి భవన్)లో ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.విక్రమ్ మాట్లాడుతూ ఆగస్టు 22న విద్యారంగ సమస్యల పరిష్కారానికి జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చిన హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జిఒ నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6400 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు అశోక్, మందా బాబ్జి, ఆత్మకూరు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ ఆగస్టు 22వ తేదీన విద్యారంగ సమస్యల పరిష్కారానికై జరుగు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ.3వేలకు పెంచి మెరుగైన వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. 22న శుక్రవారం జరగనున్న ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరం వీఆర్సీ గ్రౌండ్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు జరగనున్న భారీ ర్యాలీలో కావలి పట్టణంలోని విద్యార్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు వి.భిలాష్, కమిటీ సభ్యులు వెంకట బాలు, పి.రాహుల్, వై.జయంత్, పి.వినీల్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేంద్ర

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రజలను, రైతులను ఇబ్బంది పెట్టి అదానీ కంపెనీకి ఆదాయం చూపే స్మార్ట్ మీటర్లు తమ కొద్దంటూ లింగంనేనిపల్లి గ్రామ రైతులు ప్రజలతో ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలు రాష్ట్ర ప్రజలకు రైతులకు విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను ప్రజలను ఇబ్బంది పెట్టే స్మార్ట్ మీటర్లను బిగించుకోవద్దని ఎవరైనా వస్తే అడ్డుకోవాలని వాటిని పగలగొట్టాలని ఆనాడు పిలుపునిచ్చారన్నారు. ఇప్పుడు రక్షణ శాఖ ఆధ్వర్యంలో వ్యతిరేకించే వారిపై కేసులు పెట్టేలా ఆదాని కంపెనీకి ఆదాయాన్ని చూపే స్మార్ట్ మీటర్లు బిగించాలని తీర్మానం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మొదట విడతగా అన్ని రకాల దుకాణాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశారని రూ.500 కరెంటు ఛార్జీలు చూసే వారు వేళల్లో సరిచూడాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సామాన్య ప్రజలను రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని పాత పద్ధతుల ద్వారానే రైతుకు ఉచిత కరెంటు అందించాలన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కరెంటు ప్రయివేటీకరణ విషయంలో భగీరథ కాల్పుల్లో 8మంది ప్రాణాలను పోగొట్టుకున్నారన్నారు. ఆ గాయం మరవకముందే మళ్లీ కూటమి ప్రభుత్వంలో ఈ నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రజలు, రైతాంగం అన్ని ప్రజాసంఘాల నాయకులు మేధావులు చైతన్యవంతులై స్మార్ట్ మీటర్లను బిగించే పద్ధతిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలలో అమ్మబడి అన్నదాత సుఖీభవ పథకాలు నగదు అందక వేలాదిమంది తల్లులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు బ్యాంకుల్లో పంట కోసం తీసుకున్న నగదు ఆన్‌లైన్‌లో 1-బి అడంగల్ రావడంలేదని పూర్తిస్థాయిలో రెన్యువల్ అమౌంట్ కట్టాలని దౌర్జన్యాలకు దిగుతున్నారని దానితో రైతులు అవి అందక ఆయోమయ స్థితిలో ఉన్నారన్నారు. మరింత దురదృష్టకర పరిస్థితి కూటమి ప్రభుత్వంలో రైతులు పంట వేసుకునేందుకు యూరియా దొరకడం లేదని వేసుకున్న పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో రైతులు చంద్రమౌళేశ్వర్ రెడ్డి, చిన్న రమణారెడ్డి, రమణయ్య, జమ్ముల వెంకటేశ్వర్లు, దశరథ రామిరెడ్డి, ఏడుకొండలు రెడ్డి పాల్గొన్నారు.

కౌలు రైతుసంఘం మహాసభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ముత్యాల గురునాథం

ఆత్మకూరు మండలంలోని బట్టేపాడు గ్రామంలో కౌలు రైతుల సంఘం మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.గురునాథం, జిల్లా ఉపాధ్యక్షులు గంటల లక్ష్మీపతి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వం ఇవ్వవలసిన రైతులు ఇవ్వడం లేదని, ఎటువంటి భరోసా ఇవ్వడం లేదని, కౌలు రైతుల ఐకమత్యంగా నిలిచి హక్కులు సాధించుకోవాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పేట రైతు సంఘం నాయకుడు రియాజ్, ఆత్మకూరు రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణమోహన్, కౌలురైతు నాయకులు పోలిపోగు వెంకటేశ్వర్లు, బట్టిపాడు కౌలురైతు నాయకులు పోలిపోగు పెంచలయ్య, బట్టేబాడు, మురుగళ్ళ, నలపరెడ్డిపల్లి కౌలు రైతులు పాల్గొన్నారు.

రామిరెడ్డిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-కావలి

కావలిలో..

కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిపై హత్యా యత్నానికి ప్రయత్నించిన మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. టిడిపి నేతల నిరసన కార్యక్రమంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఎన్‌టిఆర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి అన్నవరం క్వారీ వద్దకు వస్తున్నారన్న సమాచారం అందుకొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మారణాయుధాలతో దాడి చేయాలని, డ్రోన్ల సహాయంతో ఎంఎల్ఎను కనిపెట్టాలని కుట్ర పన్నడం జరిగిందని తెలిపారు. ఎంఎల్ఎ కార్యక్రమం మారిపోవడం, క్వారీకి వెళ్లక పోయేసరికి ప్రమాదం తప్పిందని, అక్కడ ఉన్న సిబ్బందిపై దాడికి దిగడం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మాజీ ఎంఎల్ఎ అనుచర్ల చేతిలోని మారణాయుధాలను, వారి అనుచరులు కొంతమందిని అదుపులో తీసుకోవటం జరిగిందని తెలిపారు. నిందితులు కొంతమంది మాత్రమే దొరకటం జరిగిందని, మరి కొంత మంది పారిపోవటం జరిగిందని తెలిపారు. ఈ ఘటన వెనుక ఉన్న మాజీ ఎంఎల్ఎను, అలాగే ఈ ఘటతో ప్రమేయం ఉన్న వారి అనుచరుల మొత్తాన్ని అరెస్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కండ్లగుంట మధుబాబు నాయుడు, పద్మావతి శ్రీదేవి, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మహాజన సైన్యం సురేంద్ర, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలు మానుకోవాలి

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రశాంత వాతావరణనికి నిలయమైన కావలి నియోజకవర్గంలో హత్యా రాజకీయాలు తగవనిటిడిపి మండల కన్వీనర్ మాలపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. అన్నవరం గ్రామంలోని గురు రాఘవేంద్ర క్రషర్ వద్ద కావలి ఎంఎల్ఎ దగ్గుబాటి కృష్ణారెడ్డిపై హత్య ప్రయత్నానికి నిరసనగా మంగళవారం టిడిపి నాయకులు పార్టీ కార్యాలయం నుండి రైల్వే గేట్ వరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి బోగోలు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి నాగేశ్వరరావు, నాగులవరం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి, ఎల్ సుధీర్ బాబు, బిజెపి జిల్లా నాయకులు నూకసాని శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, యువత నాయకులు ఆది, కోచిపాతల సంజయ్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంట్రా రఘురాం నాయుడు, యర్రం వెంకటేశ్వర్ రెడ్డి, బోగిరి ప్రభాకర్, బంక ఫిలిప్, శివకోటయ్య, చిలక జయరామయ్య, ఎస్, ఎస్ యాదవ్, పుచ్చకాయల రమేష్, శ్యామ్, సుభాని, వినోద్, రఫీ అశోక్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు అండగా ఉంటాం..

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటి కంభంపాడు గ్రామంలో గిరిజన కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని మంగళవారం సందర్శించారు. వారికి కావలసిన రోడ్లు, విద్యుత్ సరఫరా, గృహ వసతుల, ఇతర సమస్యల అడిగి తెలుసుకుని వాటిని అందించేందుకు అధికారులను ఆదేశించారు. గిరిజనుల కుటుంబాల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని అధికారులకు సూచించారు. తమ ఇళ్ల వద్దకే వచ్చి తమ సమస్యలు తెలుసుకోవడంపై గిరిజన కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల 5వ మహాసభ

ప్రజాశక్తి-కావలి

ఎన్నికైన నూతన కమిటీ

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కావలి ప్రాజెక్టు 5వ మహాసభ మంగళవారం స్థానిక సిఐటియు ఆఫీసులో ఎ.జయంతి కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రెహనా బేగం పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని 5జి కొత్త ఫోన్లు వర్కర్లకు ఇవ్వాలని, అప్పటివరకు ఆన్‌లైన్ కాకుండా రికార్డు వర్క్ చేస్తూ, ప్రీస్కూల్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఇప్పుడు ఉన్న యాప్‌లన్నీ రద్దు చేసి ఒకే యాప్ విధానం తీసుకురావాలని కోరారు. సెంటర్లకు నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేస్తూ జిఒ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని, ప్రతినెలా 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరారు. ఇంకా కొన్ని సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీలు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. 21వ తేదీన అంగన్‌వాడీ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో మానవహారాలు నిర్వహించాలని, అలాగే 23వ తేదీన నెల్లూరులో జరుగుతున్న అంగన్‌వాడీల జిల్లా మహాసభలకు వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రాజెక్టు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రాజెక్టు గౌరవాధ్యక్షులుగా పి.పెంచలయ్య, సిఐటియు కావలి, అధ్యక్షురాలిగా కే రుక్మిణి, వర్కరు కావలి, ప్రధాన కార్యదర్శిగా కే సుభాషిణి వర్కరు కావలి, కోశాధికారిగా పి.సౌజన్య అల్లూరు మండలం, ఉపాధ్యక్షులుగా వెంకటరమణమ్మ, ఎ.జయంతి కుమారి, పెంచలమ్మ, శాంతకుమారి, హిమబిందు, ఎన్.ధనలక్ష్మి హెల్పర్, ఎం.ప్రభావతి, సంయుక్త కార్యదర్శులుగా కే విజయలత, కళావతి, అరుణ, బి హెప్సీబా, రజిత, కే ఆదిలక్ష్మి హెల్పర్, వై.సుజాత వీరితోపాటు మొత్తం 30 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సర్వ రక్షణ పద్ధతులపై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-సంగం

మండలంలో పడమటిపాలెం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు ఎడిఎ అనిత మాట్లాడుతూ వరిలో వేరుశనగలు సస్యరక్షణ పద్ధతులు ఎరువులు యాజమాన్యం నీటి యాజమాన్యం, కలుపు నివారణపై చర్చించారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తల్లో కలసి వరి పొలాలను పరిశీలించారు. వ్యవసాయాధికారి శశిధర్, ఎఆర్ఎస్ శాస్త్రవేత్త వినీత, కెవికె ప్రధాన శాస్త్రవేత్త శివజ్యోతి, డిఆర్‌డి ఎడిఎ మారుతిదేవి, కూటమ్ శాస్త్రవేత్త సురేఖాదేవి, మధుసూదన్ పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రంగుమారిన గింజలు రాకుండా ఎకరాకు ప్రొపికోనజోల్ 200 మిల్లీ మీటర్లను, కాసుగామైసిన్ 500మిల్లీ మీటర్లను వాడాలన్నారు.

ఆర్‌టిసి డిపోలో ఉద్యోగవకాశాలు

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌టిసి డిపో పరిధిలో ఉద్యోగం చేయడానికి ఆసక్తి గల హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు దరఖాస్తు చేసు కోవాలని ఎపియస్ ఆర్‌టిసి, కావలి డిపో మేనేజర్. డి.ఆదినారాయణ ప్రకటనలో కోరారు. హెవీడ్రైవింగ్ లైసెన్స్ పొంది 18 నెలలు పూర్తి అయ్యిన వారు, డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితిలో ఉన్నవారు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి గల డ్రైవర్లు తమ దరఖాస్తులను కావలి డిపోలో శనివారం అనగా ఆగష్టు 23వ తేదీ లోపు అందజేయాలని, వివరాలకు బస్ స్టేషన్ మేనేజర్ ఫోన్ నెంబర్ 949-391-3989 ను సంప్రదించాలని డిపో మేనేజర్ పేర్కొన్నారు.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 273/2025
O.S.No. 54/2015
between:
Boddu Malakondaiah
and another - Petitioners/ Plaintiffs
Vs
Boddu Kondaiah
@ Malakondaiah (Died) and others
- Respondents / Defendents
Notice
To,
R25) Boddu Radha,
D/o Late **Kondaiah@ Malakondaiah,** Hindu, aged about 41years, R/O Door no. 11-21-3,Ambedkar nagar,Kavali. SPSR Nellore (Dist).
- Proposed Respondent / Difendent.
అనువారికి, ఈ నంబరున పిటిషనర్లు / వాదులు order 22, R4 ప్రకారం పై కోర్టులో Petition దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే.29-08-2025ది** కివాయిదా వేయబడిన్నది. సదరు వాయిదా రోజు **ఉదయం గం. 10-30ని. లకు** పై కోర్టువారి ఎదుట హాజరై,మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించ బడును.
ఇట్లు,
పొట్లూరు శ్రీనివాసులు, BSc., Bl.
పిటిషనర్లు / వాదులు తరుపు న్యాయవాది
కావలి.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 275/2025
I.A.No. 108/2015
O.S.No. 54/2015
between:
Malakondaiah
and another - Petitioners/ Plaintiffs
Vs
Boddu Kondaiah
@ Malakondaiah (Died) and others
- Respondents / Defendents
Notice
To,
R25) Boddu Radha,
D/o Late **Kondaiah@ Malakondaiah,** Hindu, aged about 41years, R/O Door no. 11-21-3,Ambedkar nagar, Kavali. SPSR Nellore (Dist).
- Proposed Respondent / Difendent.
అనువారికి, ఈ నంబరున పిటిషనర్లు / వాదులు order 22, R4 ప్రకారం పై కోర్టులో Petition దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే.29-08-2025ది** కివాయిదా వేయబడిన్నది. సదరు వాయిదా రోజు **ఉదయం గం. 10-30ని. లకు** పై కోర్టువారి ఎదుట హాజరై,మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించ బడును.
ఇట్లు,
పొట్లూరు శ్రీనివాసులు, BSc., Bl.
పిటిషనర్లు / వాదులు తరుపు న్యాయవాది
కావలి.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No. 274/2025
I.A.No. 107/2015
O.S.No. 54/2015
between:
Malakondaiah
and another - Petitioners/ Plaintiffs
Vs
Boddu Kondaiah
@ Malakondaiah (Died) and others
- Respondents / Defendents
Notice
To,
R25) Boddu Radha,
D/o Late **Kondaiah@ Malakondaiah,** Hindu, aged about 41years, R/O Door no. 11-21-3,Ambedkar nagar, Kavali. SPSR Nellore (Dist).
- Proposed Respondent / Difendent.
అనువారికి, ఈ నంబరున పిటిషనర్లు / వాదులు order 22, R4 ప్రకారం పై కోర్టులో Petition దాఖలు చేసుకొన్నందున మీకు నోటీసు నిమిత్తం **తే.29-08-2025ది** కివాయిదా వేయబడిన్నది. సదరు వాయిదా రోజు **ఉదయం గం. 10-30ని. లకు** పై కోర్టువారి ఎదుట హాజరై,మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించ బడును.
ఇట్లు,
పొట్లూరు శ్రీనివాసులు, BSc., Bl.
పిటిషనర్లు / వాదులు తరుపు న్యాయవాది
కావలి.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 586 of 2024
Between:
Smt. Munimanda Kamalama @ M. Kamalama @ Kamalamma
...Petitioner
AND
Mr. Shankar M.K & Others
...Respondents
To,
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.2,00,000/- and the same is posted for your appearance on 24-09-2025.
You are advised to appear on 24-09-2025 at about 10.30 a.m. before the said Court
K.S. JAYA BABU RAO
G.KRISHNA Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16. Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 588 of 2024
Between:
Mr. Manoj Kashyap @Manoj @ Manoj Kumar Kashyap
...Petitioner
AND
Mr. Shankar M.K & Others
....Respondents
To.
1. Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Oce: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh-524132.
Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.5,00,000/- and the same is posted for your appearance on 22-09-2025.
You are advised to appear on 22-09-2025 at about 10.30 a.m. before the said Court
K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet. Hyderabad-16. Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 592 of 2024
Between:
Mr. Thota Venkata Gopinadh @ Gopinath @T. Venkata Gopinadh
...Petitioner
AND
Mr. Shankar M.K & Others
...Respondents
To.
1.Mr. Shankar M.K S/o Kuber S, Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.
Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.3,00,000/- and the same is posted for your appearance on 03-09-2025.
You are advised to appear on 03-09-2025 at about 10.30 a.m. before the said Court
At: Secunderabad
Date:02-08-2025
K.S. JAYA BABU RAO
G.KRISHNA
Advocates
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16. Cell: 9490132456

ఫిర్యాదులొస్తే చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని రేషన్ దుకాణాల డీలర్లకు సంబంధించి కార్డుదారుల నుంచి ఏమైనా ఫిర్యాదు వస్తే అటువంటి వారిపై తగు చర్యలు తప్పవని తహశీల్దార్ సిహెచ్ సుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం మండలం లోని అన్ని గ్రామాలకు సంబంధించిన చౌక డిపో డీలర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 1నుంచి 5వ తేదీలోగా కార్డుదారులకు సకాలంలో

మాట్లాడుతున్న తహశీల్దార్ సుబ్బయ్య

నరుకులు అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ప్రతి నెలా 30వ తేదీలోగా ఇంటి దగ్గరే సరుకులు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి షాపు దగ్గర స్టాక్ వివరాలతో కూడిన బోర్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి రోజూ ఆ బోర్డులో స్టాక్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా సమావేశాలకు రాని వారి వివరాలను ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలను ప్రతి డీలరూ తప్పక పాటించాలన్నారు. ఈ సందర్భంగా సిఎల్డీటీ బాల కోటమ్మ కార్డుదారులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, డీలర్లు ఉన్నారు.

21న స్పెషల్ గ్రీవెన్స్ డే..

ప్రజాశక్తి మర్రిపాడు: కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో భూ సమస్యల, ఇతర సమస్యలపై ఆత్మకూరు ఆర్‌డిఒ పావని అధ్యక్షతన స్పెషల్ గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. మండల ంలోని రైతులు, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు అందజేసి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

గురుకుల పాఠశాలలో వాక్సినేషన్

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామం జాతీయ రహదారి ప్రక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం టిడి వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరుపల్లి ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల అధికారులు డాక్టర్ రామకృష్ణ జిహారిక ఆధ్వ ర్యంలో 15, 16 సంవత్సరాలు విద్యార్థులకు పిడి వ్యాక్సినేషన్ వేశారు.

సహజసిద్ధ పంటలతో ఆరోగ్యం

ప్రజాశక్తి-బిట్రగుంట: రసాయన ఎరువులతో కాకుండా సేంద్రియ ఎరువులతో పండించిన పంటలో ఆరోగ్యం ఉంటుందని జిల్లా ఆత్మ పిడి మురళి పేర్కొన్నారు. బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి శైలజ ఆధ్వర్య ంలో వ్యవసాయంపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్ర మంలో ఎఎఒలు పౌలు, విఎఎలు ప్రతాప్, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

ప్రజాశక్తి-సీతారాంపురం: మండల పరిధిలోని గుండుపల్లె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ జరిగిన ఘటన చోటుచేసు కుంది. వివరాల మేరకు.. గతవారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు కావున గుర్తు తెలియని వ్యక్తులు అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టారనే సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు కేంద్రంలో కోడి గుడ్డలు దొంగించినట్లు అంగన్‌వాడీ టీచర్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. స్థానిక ఎస్ఐ జి.శివకృష్ణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి రైతులు 336బేళ్లను వేలానికి తీసుకురాగా వీటిలో 182బేళ్లను పలు కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణా ధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 145బేళ్లను తిరస్కరించారన్నారు. వాటిలో ఎన్‌ఎస్ 54 ఎన్ బి 84,ఆర్ఆర్ 03,సి ఆర్ 04 ఉన్నాయన్నారు. అధిక బరు వుతో ఉన్న 09 బేళ్లను వేలానికి అనుమతిం చలేదన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280కాగా కనిష్ఠ ధర రూ.140, సగటు ధర రూ రూ.197.12 కాగా, ఈ వేల ంలో 9మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలియజేశారు.

డిఎస్‌సి నియామకాల్లో ఓసీలతో బీసీలను కలపొద్దు

ప్రజాశక్తి-నెల్లూరు నగరం: డిఎస్‌సి నియామకాల్లో ఓసీలతో, బీసీలను కలపొద్దని, బీసీ విద్యార్థులు ఎం.శ్రీనివాసులు, పి.సుధీర్ కుమార్ కోరారు. స్థానిక జర్నలిస్ట్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. డిఎస్‌సి నియామకాల్లో ఓసీలతో, బీసీలను కలపడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎస్‌సిలో టీజీటీ, పిజిటి పరీక్షలో ప్రొఫైసెన్సీ టెస్టులో ఎస్సీ అభ్యర్థులకు 50 శాతం ఇచ్చారని తెలిపారు. బిసి, ఓసి అభ్యర్థులకు సమానంగా 60శాతం క్వాలిఫై మార్కులు ఇవ్వడం బీసీలను అణగదొక్కడమే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ నిరుద్యోగుల పట్ల, బీసీ నాయకులు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

మెడికవర్‌లో స్టెమ్ సెల్ మార్పిడి విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

మల్టిపుల్ మైలోమా అనే రక్త కేన్సర్ వ్యాధితో బాధపడుతు తిరుపతికి చెందిన 57 ఏళ్ల వ్యక్తికి నగరంలోని మెడికవర్ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు ఆటోలోగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ విధానంతో చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. మంగళవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చికిత్సలు నిర్వహించిన డాక్టరు జి.రంగరామన్ గంట వివరాలు వెల్లడించారు. ఎంతో ఖరీదైన ఈ చికిత్సలను ఎన్‌టిఆర్ వైద్య సేవా పథకంలో పూర్తిగా ఉచితంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్టిపుల్ మైలోమా అనేది ఎముక మజ్జలో ఉండే ప్లాస్మా కణాలను ప్రభావితం చేసే రక్త కేన్సర్‌గా వైద్యభాషలో

మాట్లాడుతున్న డాక్టర్

పేర్కొంటారన్నారు. ఆటోలోగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ ఈ కేన్సర్‌కు అధునాతన చికిత్సగా నిలుస్తుంది. ఈ ప్రక్రియలో, రోగి నుంచి సేకరించిన ఆరోగ్యకరమైన మూల కణాలను భద్రపరచి, రోగికి అధిక మోతాదులో కిమోథెరపీ ఇచ్చిన తర్వాత తిరిగి శరీరంలో ప్రవేశపెట్టామన్నారు. ఈ కొత్త మూల కణాలు ఆరోగ్యవంతమైన రక్త కణాలను ఉత్పత్తి చేసి దీర్ఘకాలిక ఉపశమనం కలిగిస్తుందన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఈ చికిత్స ఉచితంగా నిర్వహించా మన్నారు. ఇది పేదలకు అధునాతన వైద్య సేవలను ఆర్థిక భారం లేకుండా అందించడంలో సహాయపడుతుందన్నారు. హై ఇంటెన్సిటీ కిమోథెరపీ ,స్టెమ్ సెల్ ఇన్ఫ్యూషన్ చికిత్సల అనంతరం రోగి పూర్తిస్థాయిలో కోలుకుని 14 రోజుల్లోనే డిశ్చార్జ్ అయ్యారన్నారు. ఈ తరహా అనారోగ్యంతో బాధపడుతున్న వారు మెడికోవర్ వైద్యశాల డాక్టర్ల సేవలు అందుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారి కుటుంబ సభ్యులతో కలిసి తమ జీవితాన్ని గడపాలని పిలుపు నిచ్చారు.

ఎంఎల్‌ఎ వ్యాపార సంస్థలపై దుండగుల రెక్కీ

ప్రజాశక్తి-జలదంకి

కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి వ్యాపార సంస్థలపై దుండగులు డ్రోన్ తో రెక్కీ నిర్వహించిన వైనం జలదంకి మండలంలోని అన్నవరం సమీపంలోని గురు రాఘవేంద్ర స్టోన్ క్రషర్ వద్ద మంగళవారం చోటుచేసుకుంది. క్రషర్ ప్రాంతంలో డ్రోన్ సంచరిస్తు వైనాన్ని గమనించిన సిబ్బంది అక్కడ టార్చాడుతున్న యువకులను పట్టుకున్నారు. విషయాన్ని వెంటనే కావలి ఎమ్మెల్యేకు జలదంకి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు దుండగులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రతిరోజూ ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కష్ణారెడ్డి మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు క్రషర్ యూనిట్ ను పర్యవేక్షిస్తుంటారు. ఈ క్రమంలో దుండగులు డ్రోన్ తో ఇక్కడ రెక్కీ నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మంగళవారం ఎమ్మెల్యే కృష్ణా ఒడ్డి అత్యవసర పనిమీద విజయవాడకు వెళ్లడంతో పెనుముప్పు తప్పిందని అక్కడి సిబ్బంది, ఆయన అభిమానులు తెలుగుదేశం శ్రేణులు పేర్కొంటున్నారు. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు ఎమ్మెల్యే దగుబాటి వెంకటకృష్ణారెడ్డిని హతమార్చేందుకే రెక్కీ నిర్వహించారని ప్రచారం ముమ్మరంగా సాగుతుంది.ఈ సంఘటనపై జలదంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో అన్నదాత సుఖీభవకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే ఈ నెల 20వ తేదీ లోపల ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ అధికారిని సంప్రదించి ఆన్లైన్లో నమోదు చేసుకో వాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని అన్నారు. కోవూరు మండలం, చెర్లోపాలెం, పడుగుపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోందిలో భాగంగా రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని రైతులు పూర్తిస్థా యిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం 50సబ్సిడీతో వచ్చిరొట్ట ఎరువులైన జీలుగను పంపిణీ చేస్తున్నామన్నారు. కావాల్సిన రైతులు మీ సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా ప్రతి రైతూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకో వాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కీర్తన, మెహరున్నీసా, రైతులున్నారు.

గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు

పజాశక్తి-నెల్లూరు సంక్షేమం: గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేయుటకు నేషనల్ స్కాలర్‌షిప్ పథకం ప్రవేశపెట్టబడిందని ఐటిడిఎ (యానాదులు) ప్రాజెక్టు అధికారి బి. మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 -26 విద్యాసం వత్సరానికి కేంద్ర గిరిజన వ్యవహా రాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఉన్నత విద్యనభ్యసించే గిరిజన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ ఉపకార వేతనాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఈ పథకంలో నేషనల్ ఫెలోషిప్ పథకం, నేషనల్ స్కాలర్షిప్ పథకం రెండు భాగాలు ఉన్నాయన్నారు. నేషనల్ ఫెలోషిప్ పథకం లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఎం.ఫిల్, పీహెచ్డీ కోర్సులు చేయుటకు గాను ఎంపిక చేసిన యూనివర్సిటీలలో ప్రవేశం పొందిన వారు స్కాలర్షిప్ పొందుటకు అర్హులన్నారు. అర్హత పొందిన విద్యార్థులకు వారి సంవత్సర ఆదాయం 6 లక్షలకు మించరాదని చెప్పారు. దరఖాస్తు చేసుకు నేందుకు ఆఖరి తేదీ 30.09.2025. మరిన్ని వివరాలకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వారి కార్యాలయం నెల్లూరు సంప్రదించగలరు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ప్రతాప్‌రెడ్డి హత్యా రాజకీయాలు మానుకో..

ప్రజాశక్తి-దగదర్తి : మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాపరెడ్డి హత్యా రాజకీయాలు మానుకోవాలని, అభివృద్ధిలో పోటీపడి ఆదర్శంగా నిలవాలి తప్ప అడ్డగోలు పనులు చేస్తే ఊరుకోబోమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి హెచ్చరించారు. మంగళవారం అన్నవరం క్వారీ వద్ద ఎంఎల్‌ఎను హతమార్చేందుకు డ్రోన్‌తో చిత్రాలు చిత్రీకరిస్తూ ఎంఎల్‌ఎ హత్యకు కుట్రపన్నిన ఘటనకు నిరసనగా మండల కేంద్రమైన దగదర్తిలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పమిడి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా వ్యవహరిస్తున్న ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డిపై ఇటువంటి కుటిల యత్నాలు చేయడం కుటిల బుద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో గున్నంరెడ్డి హరికిషోర్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ అల్లం హనుమంతరావు, మండల ప్రధాన కార్యదర్శి వింజం కొండపనాయుడు, వింజం మురళీమోహన్, మండల యువత నాయకులు వడ్డే వినయ్, కడియాల సురేష్, పులి సీనయ్య, తాళ్లూరు సుధాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయంపై పార్టీ జెండాను కప్పుతున్న దృశ్యం

కల్లయ్య సేవలు మరువరానివి

ప్రజాశక్తి-కలిగిరి: కలిగిరి పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఇంగ్లే కల్లయ్య అకాల మృతి చెందారు. ఆయన భౌతికకాయంపై టిడిపి జెండాను కప్పి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ భుజం వెంకటకృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఊస మాల్యాద్రి, పుల్ల కామేశ్వరరావు, చల్లా వెంకీ, బైరిశెట్టి రమేష్ తదితరులున్నారు.

నిర్మాణాలు మరింత వేగవంతం

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని ప్రధాన కాలనీల్లో ప్రస్తుతం జరుగుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆశాఖ డిఇ వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలం లోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజి నీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారి వారి పరిధిలోని నిర్మాణాలను ప్రతిరోజూ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి అవి సకాలంలో పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం ఇంజి నీరింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షి ంచారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్, తదితరులున్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిపి సంపూర్ణమ్మ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి సంపూర్ణమ్మ మాట్లాడుతూ మండలంలో ఉండే అన్ని పంచాయతీ సర్పంచులు ఎంపిటిసిలు పారిశుధ్యంపై దృష్టి పెట్టాల న్నారు. మండలంలోని అన్ని పంచా యతీల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు అధికారులపై నమ్మకంతో ఉంటారన్నారు. ముఖ్యంగా పంచాయతీలలో బ్లీచింగ్, దోమల నివారణ మందు కచ్చితంగా వాడాలని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపి నిత్యం ప్రజలతో ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో విద్య, ఆరోగ్య, రెవెన్యూ శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.